# లవ్ స్టోరి

## తొలి ముద్దు

కొత్తపల్లి, సత్తుపల్లి అనే రెండు పల్లెటూరుల నడుమ చిన్న హైస్కూలు. ఆ స్కూలుకు చుట్టూ పచ్చని చెట్లు. ఇరుపక్కల రకరకాల పువ్వుల తోట. ఎదురుగా విశాలమైన ఆటస్థలం. దాని ముందుగా చెరువు. ఆ చెరువులో కలువ, కమల భామల నివాసం స్వచ్ఛమైన నీటిలో నిశ్చలంగా ఉన్నది.

ఆ రోజు టెన్త్ క్లాస్‌లో సైన్సు క్విజ్ జరుగుతుంది. స్టూడెంట్స్‌ను రెండు గ్రూప్‌లుగా విభజించి, ఒక గ్రూప్‌కు కృష్ణ, రెండవ గ్రూప్‌కు సౌమ్య లీడర్స్‌గా నిర్ణయించారు.

రెండవ గ్రూప్ విజయం సాధించగా కృష్ణ గ్రూప్ చిన్నబోయింది. ఆడపిల్లలందరిలో సౌమ్య కళగా, అందంగా వుంటుంది. చిన్నతనం నుండీ ఒక రకమైన గంభీరంతో, నలుగురితో కలవకుండా తెలివితేటల తేజస్సు ముఖంపై ప్రతిఫలిస్తూ కృష్ణ ఎప్పుడూ ముభావంగా వుంటాడు. వీరిద్దరికీ ఒక్క క్షణం పడదు. సామాన్యంగా మాట్లాడుకోరు. ఒకవేళ మాట్లాడుకున్నా అది పోట్లాట అవుతుంది. ఫస్టు, సెకండ్ ర్యాంకులు వీరిద్దరిలోనే వుంటాయి. లెక్కలు ఫస్ట్ కృష్ణ అయితే, సైన్స్ ఫస్ట్ సౌమ్య. అందువలన టీచర్సు కృష్ణను ఇంజనీర్ అనీ, సౌమ్యను డాక్టర్ అనీ సరదాగా పిలుస్తారు.

పోట్లాటలతో టెన్త్ క్లాస్ ముగించారు. స్కూలు ఫస్టు కృష్ణ. సెకండ్ సౌమ్య. విజేతలకు బహుమతులు ఇవ్వడమే కాకుండా ఇద్దరి పేర్లు చిరస్థాయిగా వుండేందుకు ఆనవాయితీ ప్రకారం బోర్డుపై ముద్రించారు.

కృష్ణ కొత్తపల్లి కుర్రవాడు.

సౌమ్య సత్తుపల్లి చిన్నది.

ఇద్దరూ పక్కనే వున్న టౌన్‌లో వేరు వేరు కాలేజీలలో ప్రవేశించారు.

కృష్ణది ఎం.పి.సి. గ్రూప్.

సౌమ్యది బై.పి.సి. గ్రూప్.

వాళ్ళ టీచర్ల దీవెన ఫలింపచేయాలన్న పట్టుదలతో చదువు సాగిస్తున్నారు.

తనకంటూ ఒక పరిధిని నిర్మించుకుని చదువే లోకంగా, పుస్తకాలు స్నేహితులుగా భావించే కృష్ణకు ఆడవాళ్లతో మాట్లాడడం అంటే సిగ్గు, బిడియం.

ఆడది కనిపిస్తే అల్లరి చేసే తుంటరివాళ్లను చూసి మగవాళ్లంటేనే సౌమ్యకు కోపం, అసహ్యం.

అందుకే స్నేహితులు కృష్ణను ఎస్.డి. (స్త్రీ ద్వేషి), సౌమ్యను తన స్నేహితులు పి.డి. (పురుష ద్వేషి) అని నిక్‌నేమ్స్‌తో పిలిచేవారు.

పరీక్షలు ముగించుకుని స్వగ్రామం చేరుకున్నారు. అవి వేసవి సెలవులు.

సౌమ్య వాళ్లది పెద్ద కుటుంబం. చదువుకునేందుకు ప్రశాంత వాతావరణం కొరకు సాయంత్రపు వేళ స్కూలుకు వెళుతుంది. ప్రతీ రోజూ తను కూర్చునే స్థలం వైపు వడివడిగా నడుస్తూ ఒక్కసారిగా ఆగిపోయింది. అక్కడ ఎవరో కూర్చుని చదువుకుంటున్నారు. దగ్గరగా వెళ్లి చూసిన సౌమ్యకు ఆశ్చర్యం కలిగింది. నిక్కర్లు వేసుకుని చిన్నగా వుండే కృష్ణ లుంగీ ధరించడంతో అదొక రకమైన పెద్దరికంతో, గంభీరంగా కొత్తగా వున్నాడు. ఎవరో వచ్చిన అలికిడికి

రచయిత్రి చిరునామా:
**జి.అరుణ**
11, రాణీ ఝాన్సీ రోడ్,
మోతియా ఖాన్
న్యూఢిల్లీ - 110 055.

తలెత్తిన కృష్ణ కళ్ళు అదే ఆశ్చర్యం వ్యక్తం చేశాయి. స్కర్టు వేసుకునే సౌమ్య లంగా వోణీ ధరించి పొడవైన రెండు జడలు ముందుకు వేసుకుని నిండుగా, అందంగా కనిపించింది.

తను పొందాలనుకున్న ప్రథమ స్థానం ఆక్రమించి ఇక్కడ కూడా తను రోజూ కూర్చునే స్థలంలో కూర్చున్నందుకు కోపంతో ఏదో అనాలని పెదవులు ప్రయత్నిస్తున్న సమయంలో,

"హలో! సౌమ్యా! బాగున్నావా!" అని పలకరించిన కృష్ణ గొంతు విని ఇంకా ఆశ్చర్యం కలిగింది. 'అరే! గొంతుకూడా మారిపోయింది. పెద్దవాళ్ల గొంతులా వున్నదేమిటి?' అని ఆలోచిస్తూ కోపం మరిచిపోయింది. దాదాపు ఒక సంవత్సరం తరువాత ఒకరిని ఇంకొకరు చూడడం వలన ఇద్దరికీ ఆశ్చర్యం కలిగింది.

"ఆ.. బాగానే వున్నాను." అని టక్కున సమాధానం చెప్పి ఒక్క క్షణం నిలువకుండా వేరో చోటుకు పోయి కూర్చున్నది. ఏమిటీ! ఇంతకుముందులా కృష్ణతో ఫ్రీగా మాట్లాడలేకపోతున్నాను అని ఆలోచిస్తూ చాలా సేపు వుండిపోయింది.

ప్రతి రోజూ ఇద్దరూ స్కూలుకు రావడం, ముందు పలకరింతలు, తరువాత మాటలు, మధ్యమధ్యలో పోట్లాటలు జరుగుతూ వుండేవి. తక్కువగా మాట్లాడే కృష్ణను ఎక్కువగా మాట్లాడించడం సౌమ్యకు, ప్రతి చిన్నదానికి కోపం తెచ్చుకునే సౌమ్యను ఉడికించడం కృష్ణకు సరదాగా వుండేది. ఈ సరదాలో చదువుకునే సమయం తక్కువ, మాటలతో పోట్లాడుకునే సమయం ఎక్కువగా వుండేది.

ఆ రోజు మాటల మధ్యలో హఠాత్తుగా–

"సౌమ్యా! నీకు అసలు బుద్ధిలేదు. ఇప్పుడు చదువుకోనివ్వవు. రాత్రి పూట నిద్రపోనివ్వవు."

"నేనా! నేనేం చేశానూ!" అని అమాయకంగా అడుగుతున్న సౌమ్య కళ్ళల్లోకి చూస్తూ, "రాత్రి అంతా కలలో ఒకటే అల్లరి. అల్లరిపిల్ల..."

"అయితే నిద్రయే వద్దు. అప్పుడు కలలు రావు కదా?" అని అల్లరిగా నవ్వింది.


"ఊహూ తమరు సలహా ఇవ్వలేదనీ," అనుకుంటూ చిన్న మొట్టికాయ ఇచ్చి వెళ్లిపోయాడు.

ఆ రోజు కృష్ణ వెళ్లిన తరువాత సౌమ్యకు చదవ బుద్ధి కాలేదు. ఇంటికి వెళ్లినా, ఏ పని చేస్తున్నా ఆ సంభాషణ మరిచిపోలేక పోతూంది. పక్కనే కృష్ణ నిలబడి 'అల్లరి పిల్ల' అని

గుసగుసలాడినట్టుగా అనిపిస్తుంది. 'ఎందుకలా అన్నాడు? ఏ ఉద్దేశంతో? రేపు తెలుసుకోవాలి. కానీ ఎలా! ఎదురుగా అడగాలంటే ఏదోలా వున్నది.,,' చాలా సేపు ఆలోచించి ఎలా తెలుసుకోవాలో నిర్ణయించుకుని హాయిగా నిద్రపోయింది.

వారిద్దరి మనస్సులలో ప్రారంభమైన అలజడికి ఏం పేరు పెట్టాలి? అన్నది కూడా వారికి తెలియదు. కానీ, ప్రతిరోజు ఒకరిని ఇంకొకరు చూడాలి. మాట్లాడాలి. పోట్లాడుకోవాలి.

ఆలోచనలతో మునిగివున్న కృష్ణ అసలు సౌమ్య ఏదీ' అనుకుంటూ కింద ఎక్కడ



లేకపోయేసరికి పైకి వచ్చాడు. అక్కడ ఇంకొక చీటీ కనిపించింది. దాని కిందుగా నవ్వుతూ వున్న సౌమ్య ఫోటో కనిపించింది.

మరుసటి రోజు సౌమ్య కూర్చునే స్థలం ఖాళీగా వున్నది. ప్రతి రోజూ తనకంటే ముందు వచ్చే సౌమ్య ఈ రోజు ఇంకా రాలేదేమిటి? అని ఆలోచిస్తున్న కృష్ణకు అక్కడ ఒక చీటీ కనిపించింది.

దానిలో-

కృష్ణా! నిన్న ఎందుకలా అన్నావు?

నన్ను ఏ విధంగా భావిస్తున్నావు?

1. చెల్లిగా? — అయితే నుదుటిపై ముద్దు ఇవ్వు!

2. స్నేహితురాలిగా?— అయితే చేతిపై ముద్దు ఇవ్వు!

3. ప్రేమికురాలిగా? — అయితే పెదవులపై ముద్దు ఇవ్వు!

Note: నెం. 3 — కాకి ఎంగిలి.

O.K.? —సౌమ్య

ముద్దుగా, అమాయకంగా వుండే సౌమ్య ఇంత నిర్భయంగా, సూటిగా వ్రాసినందుకు ఆశ్చర్యంతో రెండు మూడు సార్లు చదివాడు. ఇంకా పరిపక్వత చెందని మనస్సులు వారివి.

ఆ చీటీలో-

'అబ్బ! ఎంత ఆశ! ముద్దు పెట్టేద్దామనే! ఈ ఫోటోకు పెట్టు. ప్రేమకు తొలి హద్దు ముద్దట. తెలుసా?'

'అంటే! సౌమ్య నన్ను ప్రేమిస్తోందా?' ఈ

ఆలోచన వచ్చిన వెంటనే ఆశ్చర్యంతో కూడిన ఆనందంతో, పూర్తిగా చదవకుండానే కృష్ణ పెదవులు చిరునవ్వుతో విచ్చుకున్న సుకుమారమైన పెదవులను, తరువాత ఫోటో అంతటికి ముద్దులు కురిపిస్తుండగా పిల్లిలా వచ్చి అతని వెనుక నిలబడివున్న సౌమ్య గలగల నవ్వసాగింది.

"అమ్మదొంగా! ఇక్కడున్నావా!"అని పట్టుకోవడానికి ప్రయత్నిస్తుండగా, అతనికి అందకుండా పరుగు పెట్టింది. చివరకు పొడవైన రెండు జడలు కృష్ణ చేతికి చిక్కగా, సౌమ్యను చుట్టేసి తొలి హద్దు చెరిపి, తియ్యని ముద్ర వేసి ప్రేమకు శ్రీకారం చుట్టాడు.

ఒక్కసారిగా ప్రకృతి అంతా స్తంభించి ఒక్క క్షణంలో తిరిగి చైతన్యం పొందినట్టుగా అనుభూతి కలిగింది.

అప్పటివరకూ సూర్యుని మోసి అలసిన ఆకాశం హమ్మయ్య అని ఊపిరి పీల్చుకుంటూ ఆశ్చర్యంగా చూసింది. చంద్రునికి స్వాగత గీతాలు పాడుతూ పరిగెడుతున్న పక్షులు మిగిలిన పక్షులకు వింత సంకేతం ద్వారా విషయాన్ని త్వరత్వరగా వినిపిస్తున్నాయి. చల్లని గాలులు చెట్లకు చక్కిలిగింతలు పెడుతుండగా వయ్యారంగా నాట్యమాడుతూ నిజామా అని ప్రశ్నిస్తున్నాయి. నృత్యంలో అలసటవలన రాలిన స్వేద బిందువులుగా ఆకులు అప్పుడప్పుడు రాలుతూ మూర్ఛపోతున్నాయి. చంద్రుని రాకచూసి సిగ్గుపడిన ప్రకృతి చీకటి చీరను కట్టుకుంటూ ఆనందంలో ఆగిపోయింది. పువ్వులు ముసిముసి నవ్వులు నవ్వుతూ గుసగుసగా చెప్పుకుంటున్నాయి. విశ్రమించిన రవిమామకై విలపిస్తున్న కమల భామలు వేదన మరచి చందమామకై నిరీక్షిస్తున్న కలువ భామలు చంద్రుని రాక గుర్తించకనే ఆసక్తిగా కబుర్లు చెప్పుకుంటున్నాయి. వారి పేర్లు ముద్రింపబడి వున్న ఆ బోర్డు ఆ స్కూటులో వున్న ప్రతి అణువు వీరి కలయికను తెల్లబోతూ చూస్తున్నాయి.

కలువలను నీరు, చెట్లను గాలి, ఆకాశాన్ని చంద్రుడు ఇది సంభవమా అని ప్రశ్నించగా,

ఆ ఇద్దరి అరచేతులు కలిసి బడిగంటను మోగించగా దూరంగా వున్న దుర్గగుడిలో గంట అదే సమయాన మోగింది. ఆ నినాదం అన్ని సందేహాల్నీ నివృత్తి చేసింది.

అర నిమిషం కూడా లేని ఆ 'తొలిముద్దు మధురిమ కంగారుగా, తియ్యగా, హాయిగా, ఏదో తెలియని అనుభవం, అనిర్వచనీయమైన ఆనందపు అలజడితో ఇంత అందంగా, ఆహ్లాదంగా వుంటుందా! అని అదురుతున్న అధరాలు కలవరపడుతున్న కన్నులు మూగగా ప్రశ్నించుకుంటున్నాయి.

ద్వేషం నుండి పుట్టిన మీ ప్రేమకు అపజయం లేదంటూ ఆకాశంలో దేవతల దీవెనలా మెరుపు మెరిసి మాయమయింది.

దూరం నుండి సన్నగా పాట వినిపిస్తుంది.

"తొలిసారి ముద్దివ్వమంది చెలి బుగ్గ చేమంతి మొగ్గ".

◆